నకిలీ బంగారంతో మోసం

మహారాష్ట్రకు చెందిన ముఠా అరెస్ట్

VISAKHAPATNAM
CITY POLICE

వివరాలు వెల్లడిస్తున్న క్రైం ఏసీపీ వెంకట్రావు

అక్కిరెడ్డిపాలెం: చెడు వ్యసనాలకు బానిసై మోసాల ద్వారా సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో నకిలీ బంగారంతో మోసాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను గాజువాక క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం గాజువాక క్రైమ్ విభాగంలో ఏసీపీ వెంకట్రావు మీడియా సమావేశం నిర్వహించి నిందితుల వివరాలను వెల్లడించారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు గ్యాంగ్‌గా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. గత నెల 9న రాజారామ్, ప్రేమ్ అనే ఇద్దరు నిందితులు అగనంపూడిలోని పీవీసీ తలుపులు, కిటికీలు తయారీ దుకాణానికి వచ్చారు. తమ వద్ద బంగారు గొలుసు ఉందని, తక్కువ ధరకు విక్రయిస్తామని దుకాణ యజమాని అబ్దుల్ రసూల్‌ను నమ్మించారు. అతను వారు చూపించిన బంగారు గొలుసును పరిశీలిస్తున్న సమయంలో మరో ఇద్దరు నిందితులు దుకాణంలో ఉన్న రూ.85 వేలు అపహరించారు. అనంతరం నలుగురూ అక్కడి నుంచి పరారయ్యారు. వారు ఇచ్చిన బంగారు గొలుసును పరిశీలించగా అది నకిలీదని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన గాజువాక క్రైమ్ పోలీసులు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి రూ.85 వేలు, నకిలీ బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

ఎట్టకేలకు జెడ్పీ సీఈవో పోస్టుల భర్తీ

మహారాణిపేట: జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి పోస్టులను ఎట్టకేలకు భర్తీ చేశారు. గత నెల 25వ తేదీన జిల్లాల విభజన అనంతరం జిల్లా పరిషత్ పాలన ప్రారంభమైన విషయం తెలిసిందే. 15 రోజుల విరామం తర్వాత సీఈవో పోస్టులకు నియామకాలు చేపట్టారు. అనకాపల్లి జెడ్పీ సీఈవోగా డి. సత్యనారాయణ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన అల్లూరి సీతారామరాజు జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఏఎస్‌వోగా పనిచేస్తున్నారు. అనకాపల్లి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా కె. రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన విశాఖ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్నారు. అనకాపల్లి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా పనిచేస్తున్న ఈ. సందీప్‌ను డీడీవోగా బదిలీ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ సీఈవోగా పి. వాసుదేవరావు నియమితులయ్యారు.

PUBLIC NOTICE

This is to inform the General public that Miriyala Venkata Sarat Chandra S/o Miriyala Venkata Seshagiri Babu has approached my client i.e., State Bank of India to avail House loan against below mentioned property acquired through Regd. Gift (Settlement) deed dates. 24.10.2013 vide Document No.5352/2013 SRO, Visakhapatnam from her Grand Mother Smt. Miriyala Prameela, but Miriyala Venkata Sarat Chandra, has lost his original link document of his Grandmother's (Smt. Miriyala Prameela,) document i.e., the Original Regd. Sale deed dt.01.02.2013 vide document No.590/2013 of SRO Visakhapatnam. while he was travelling from AU Main Gate to his House on 18.09.2026 and he searched around the place, but he could not trace it and same was informed to Station House Officer, III Town Police Station, Visakhapatnam bearing application No. MLD012600737440 dt.05.10.2026. If anyone having any right claim, charge, attachment, mortgage, or any other legal right over the property associated with the aforementioned document is hereby requested to submit their claim within 15 days from the date of publication of this notice. Failure to do so within the stipulated period shall be deemed as no existing claim, and the concerned party shall proceed accordingly.

Schedule and Boundaries

All that Site measuring an extent of 69 sq. yds or 57.693 sq. mts. (60 sq. yds (undivided) for Flat and 9 sq. yds. (undivided) for Car Parking) being undivided and unspecified share out of 525.37 sq. yds (undivided) out of the total extent of 1050.75 Sq. yards together with Flat No.302 measuring 1850 sft. (Inclusive of common areas) in Third Floor and Car Parking bearing No.302 measuring 100 sft. in Stilt Floor of "KOTESWARAM BHAVAN" being Plot No. D-1 & D-2 situated at Waltair Uplands covered by Block No.5, Town Survey No.61 of Waltair Ward within the limits of Greater Visakhapatnam Municipal Corporation and Visakhapatnam Sub Registration District and total property bounded by:

SITE Boundaries: East: Engineering College Road, **South:** Karakachettu Road, **West:** Rathi Sales Shop - Plot No.C, **North:** Apartments,

Flat Boundaries: East: Setback Space facing Engineering College Road, **South:** Setback Space facing Karakachettu Road, **West:** Flat No.301, **North:** Corridor, Staircase and Lift

Date:09.10.2026

R. MARY MANI, Advocate
NGGO'S Colony, Akkayyapalem post
Visakhapatnam -16 Cell No.7893940797

• LIFE STYLE | • FASHION | • EVENTS
City లైఫ్ VIZAG Lights

FITNESS వెరీ స్మార్ట్

ఒకప్పుడు వ్యాయామం అంటే ఉదయాన్నే కాసేపు నడవడం, కొంత దూరం పరిగెత్తడమే. తర్వాత జిమ్ సంస్కృతి వచ్చింది. ఇప్పుడు ఏఐ యుగంలో ప్రతి అడుగునూ, ప్రతి హృదయ స్పందననూ లెక్కించే సాంకేతికత ఆరోగ్య సాధనలో భాగమైపోయింది. రోజువారీ అడుగుల నుంచి గుండె వేగం వరకు, యోగాసనంలో జరిగే చిన్న పొరపాటు వరకు అన్నింటినీ గమనించి సూచనలిచ్చే పరికరాలను నగరవాసులు ఆసక్తిగా వినియోగిస్తున్నారు.

జిమ్‌లో సాధన చేస్తున్న నగరవాసులు

జిమ్‌లను దాటి సెన్సార్ల బాటలో..

- ఆరోగ్యం కోసం టెక్నాలజీపై భారీగా వెచ్చిస్తున్న నగరవాసులు
- నిద్ర, పరుగు, గుండె చప్పుడు.. అన్నీ డేటా మయమే
- వేలికి స్మార్ట్ రింగ్.. చేతికి స్మార్ట్ వాచ్.. తలకి బ్రెయిన్ యాక్టివిటీ ట్రాకర్

ఏయూక్యాంపస్: కోవిడ్ అనంతరం ప్రజల్లో ఆరోగ్య స్పృహ గణనీయంగా పెరిగింది. చిన్న వయసులోనే గుండెపోటు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర వుతున్న నేపథ్యంలో, మంచి పోషకాహారంతో పాటు క్రమం తప్పని వ్యాయామం తప్పనిసరని చాలామంది గ్రహించారు. ఒత్తిడితో కూడిన జీవనశైలిలోనూ ఉదయం ఒక గంటను వ్యాయామానికి కేటాయిస్తున్నారు. ఈ సాధనకు తోడుగా నిలుస్తున్న కొన్ని ఆధునిక పరికరాలివి.

డిజిటల్ యోగా ఇన్‌స్ట్రక్టర్:

స్మార్ట్ యోగా మేట్

కోవిడ్ తర్వాత ఆన్‌లైన్ యోగా బాగా ప్రాచుర్యం పొందింది. ఇప్పుడు సాంకేతికత ఒక అడుగు ముందుకు వేసి స్మార్ట్ యోగా మేట్‌ను తెచ్చింది. దీనిలోని సెన్సార్లు ఆసనాలు సరిగా వేస్తున్నామా లేదా అని గమనిస్తాయి. తప్పు జరిగితే ఎక్కడ సరిచేసుకోవాలో చెబుతూ, నిజమైన యోగా గురువులా మార్గదర్శనం చేస్తాయి.

స్మార్ట్ షూ: ప్రతి అడుగుపై విశ్లేషణ

కృత్రిమ మేధ, ప్రత్యేక సెన్సార్లతో రూపొందిన షూలు రన్నర్లకు, వాకర్లకు అందుబాటులో ఉన్నాయి. ఇవి నడకను, కండరాల కదలికలను మ్యాప్ చేసి కండరాల పనితీరును తెలియజేస్తాయి. వేగం, బలం వంటి అంశాలను అంచనా వేయడానికి కూడా ఉపయోగపడతాయి.

స్మార్ట్ రింగ్
వేలికి ఆరోగ్య సహాయకుడు

ఆరోగ్య పర్యవేక్షణ, నిద్ర విశ్లేషణ, ఫిట్‌నెస్ ట్రాకింగ్ కోసం ఏఐ ఆధారిత స్మార్ట్ రింగ్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఉంగరంలా వేలికి ధరిస్తే చాలు, ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందుతాయి.

రన్నింగ్ కోచ్
చేతిపై గాడ్జెట్

ఉదయం బీచ్ రోడ్డులో చేతికి గాడ్జెట్ ధరించి **పరుగెత్తే**వారు ఇప్పుడు తరచూ **కనిపిస్తు**న్నారు. ఇవి రెండు రకాలు. **మొదటి రకం** రియల్‌టైమ్ ఏఐ రన్నింగ్ కోచ్‌లా **పనిచేస్తుంది. పరు**గులోని లోపాలను గుర్తించి, సరిచేసుకు**నేలా మార్గనిర్దేశం** చేస్తుంది. రెండో రకం హృదయ స్పం**దనను నిరంతరం** పర్యవేక్షిస్తూ, ఏదైనా తేడా కనిపిస్తే వెంటనే హెచ్చరిస్తుంది. సాధారణ స్మార్ట్‌వాచ్‌లతో పోలిస్తే ఇవి మరింత కచ్చితంగా పనిచేస్తాయని వినియోగదారులు చెబుతున్నారు.

గ్లూకోజ్ సెన్సార్
చక్కెర స్థాయిలపై నిఘా

వ్యాయామం సమయంలో శరీరంలో చక్కెర స్థాయిలు మారుతుంటాయి. అవి అసాధారణంగా పెరగకుండా, తగ్గకుండా జాగ్రత్త పడేందుకు ప్రత్యేక గ్లూకోజ్ సెన్సార్లు ఉన్నాయి. వీటిని ధరిస్తే గ్లూకోజ్ స్థాయిలను ఫోన్‌లోని యాప్‌లో ఎప్పటికప్పుడు చూడవచ్చు. వైద్యుల సలహా తీసుకోవడానికి, వారి సూచనలకు అనుగుణంగా వ్యాయామం చేయడానికి ఇవి ఉపయోగపడతాయి.

స్మార్ట్ వాచ్
అందరికీ అందుబాటులో..

చుట్టూ ఉన్న ప్రపంచమంతా స్మార్ట్‌గా మారుతోంది. సామాన్యులకు కూడా అందుబాటులో ఉన్న గాడ్జెట్‌గా స్మార్ట్‌వాచ్ నిలుస్తోంది. రోజుకు ఎన్ని అడుగులు వేశాం, తగినంత నిద్ర పోతున్నామా అనే విషయాలు ఇందులో సులభంగా తెలిసిపోతాయి.

ఆరోగ్యమే నిజమైన సంపద

ప్రస్తుత కాలంలో ప్రజలు ఆరోగ్యం ప్రాధాన్యతను బాగా గుర్తిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ శారీరక దృఢత్వం, ఫిట్‌నెస్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. రన్నింగ్, వాకింగ్‌తో పాటు యోగా, జిమ్ వంటి వివిధ వ్యాయామ పద్ధతులను అనుసరిస్తున్నారు. అదే సమయంలో శరీరంలో చోటుచేసుకునే మార్పులను ఎప్పటికప్పుడు గమనించేందుకు స్మార్ట్‌వాచ్‌లు, ఫిట్‌నెస్ ట్రాకర్లు వంటి ఆధునిక గాడ్జెట్‌లను వినియోగిస్తున్నారు. ముఖ్యంగా ఏఐ సాంకేతికత ఫిట్‌నెస్ రంగంలో మరింత ఉపయోగకరంగా మారుతోంది. గాడ్జెట్‌లపై మాత్రమే ఆధారపడకుండా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి పొందడం కూడా అంతే ముఖ్యం.

–రాజేష్, ఫిట్‌నెస్ ట్రైనర్,

యోగా మంత్ర..

కాంట్రాక్టు కార్మికులపై కక్ష సాధింపులు

పీహెచ్‌సీ, సీహెచ్‌సీల్లో 34 మందికి షోకాజ్ నోటీసులు జారీ

REGULARISATION

కేజీహెచ్‌లో సమ్మె చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు,వారి పిల్లలు

మహారాణిపేట: వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల నిరవధిక సమ్మె శనివారం నాలుగో రోజుకు చేరుకుంది. సమ్మెలో పాల్గొంటున్న ఉద్యోగులపై వైద్య ఆరోగ్యశాఖ చర్యలకు దిగింది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న 31 మంది ఉద్యోగులకు డీఎంహెచ్‌వో డాక్టర్ పి. జగదీశ్వరరావు శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు డీసీహెచ్ సమన్వయకర్త డాక్టర్ నరేంద్రసింగ్ షోకాజ్ నోటీసులు ఇచ్చారు. రెండు రోజుల క్రితం కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి కూడా కాంట్రాక్టు ఉద్యోగులకు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ అధ్యక్షురాలు ఆశ డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి వైద్య ఆరోగ్యశాఖలో సేవలందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ తక్షణమే క్రమబద్ధీకరించాలని కోరారు. జేఏసీ కో చైర్మన్ పైడిరాజు మాట్లాడుతూ రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కాంట్రాక్టు ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ కిశోర్, ఇతర నాయకులు ఆశ, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతోనే శిబిరాల్లో బస

సమ్మెలో పాల్గొంటున్న కాంట్రాక్టు ఉద్యోగులు కేజీహెచ్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలోనే బస చేస్తున్నారు. నర్సులు, ఇతర సిబ్బంది తమ పిల్లలను కూడా శిబిరానికి తీసుకువచ్చి అక్కడే చదువులు, భోజనాలు, ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పిల్లలను వెంట ఉంచుకునే ఆందోళనను కొనసాగిస్తున్నారు.

బాక్సింగ్ చాంప్ ఉత్తర రైల్వే

- రన్నరప్‌గా తూర్పు రైల్వే
- బెస్ట్ బాక్సర్లుగా సందీప్‌సింగ్, నకితా

విశాఖ స్పోర్ట్స్: అఖిల భారత అంతర్ రైల్వే బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో ఉత్తర రైల్వే ఓవరాల్ టైటిల్ సాధించగా, తూర్పు రైల్వే రన్నరప్‌గా నిలిచింది. విశాఖలోని రైల్వే ఇండోర్ స్పోర్ట్స్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం ముగిసిన నాలుగు రోజుల పోటీల్లో ఉత్తర రైల్వే 6 స్వర్ణాలు, తూర్పు రైల్వే 5 స్వర్ణాలు సాధించాయి. పురుషుల విభాగంలో బెస్ట్ బాక్సర్‌గా సందీప్‌సింగ్ (తూర్పు రైల్వే), మహిళల విభాగంలో నకితా కుమారి (నార్త్ ఫ్రాంటియర్ రైల్వే) ఎంపికయ్యారు. పురుషుల్లో ఆశిష్ (ఉత్తర రైల్వే), మహిళల్లో జి.నిహారిక (దక్షిణ కోస్తా రైల్వే) ఉత్తమ ప్రతిభావంతులుగా నిలిచారు. దక్షిణ కోస్తా రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో 16 రైల్వే జోన్లకు చెందిన 86 మంది పురుషులు, 56 మంది మహిళలు వివిధ వెయిట్ కేటగిరీల్లో తలపడ్డారు. ముగింపు కార్యక్రమంలో దక్షిణ కోస్తా రైల్వే జీఎం సందీప్ మాథూర్ విజేతలకు ట్రోఫీలు అందజేశారు. రైల్వేలు క్రీడలను ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులకు అవకాశాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్ఎం లలిత్ బోహ్రా, ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్‌లో లా అండ్ ఆర్డర్ కేసు!

- ఘటన ఒకచోట.. ఫిర్యాదు మరోచోట!
- సైబర్ క్రైం పోలీసుల తీరుపై విమర్శలు
- స్థానిక పీఎస్‌ను ఆశ్రయించకపోవడంపై ప్రశ్నలు

ద్వారకానగర్: సైబర్ నేరాల దర్యాప్తు కోసం ఏర్పాటైన పోలీస్ స్టేషన్‌లో లా అండ్ ఆర్డర్ కేసు నమోదవడం చర్చనీయాంశంగా మారింది. సైబర్ క్రైమ్ కేసులో అరెస్టయిన నిందితుడు తమపై దాడి చేసి విధులకు ఆటంకం కలిగించాడంటూ పోలీసులు అదే స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఘటన జరిగిన ప్రాంత పరిధిలోని పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించకుండా సైబర్ క్రైమ్ పీఎస్‌లోనే కేసు ఎందుకు నమోదు చేశారన్నది చర్చకు దారితీస్తోంది.

అసలేం జరిగింది?

విశాఖలోని ఆక్సిజన్ టవర్స్‌లో నివాసం ఉంటున్న సుగ్గున శివనారాయణ ఓ సైబర్ క్రైమ్ కేసులో అరెస్టయ్యారు. కోర్టు ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం.జీవన్ కుమార్, కానిస్టేబుల్ శ్రీకాంత్ నిందితుడిని సెంట్రల్ జైలుకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో జగదాంబ జంక్షన్ నుంచి ఆడవివరం మధ్యలో నిందితుడు తమపై దాడి చేస్తూ విధులకు ఆటంకం కలిగించాడని ఆరోపిస్తూ హెడ్ కానిస్టేబుల్ జీవన్ కుమార్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

చట్టం ఏం చెబుతోంది? పోలీసులు ఏం చేశారు?

సాధారణంగా, శాంతిభద్రతలకు సంబంధించిన నేరాలు లేదా పోలీసులపై దాడి వంటి ఘటనలు జరిగినప్పుడు.. ఆ నేరం ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని రోడ్డుపై/ప్రాంతంలో జరిగిందో, ఆ స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లోనే ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించాలి. కానీ, సైబర్ క్రైమ్ పోలీసులు ఆ నిబంధనను పక్కనబెట్టి, తమ పైనే జరిగిన దాడిపై, తమ సొంత సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లోనే కేసు నమోదు చేసుకోవడం సంచలనంగా మారింది. రేపు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎవరైనా గొడవపడితే, దాన్ని కూడా సైబర్ నేరం కింద లెక్కగట్టి అక్కడే కేసు రాసేసుకుంటారా? శాంతిభద్రతల కేసులను ప్రత్యేక పోలీస్ కమిషనర్ ఆదేశాలు ఉంటే తప్ప సైబర్ స్టేషన్‌లో ఎలా నమోదు చేస్తారు?' అని పలువురు విశ్లేషకులు నిలదీస్తున్నారు.

రేపటి నుంచి అగ్రిగోల్డ్ బాధితుల నుంచి బాండ్ల సేకరణ

ద్వారకానగర్ : అగ్రిగోల్డ్ బాండ్ల సేకరణను ఏపీ సీఐడీ వేగవంతం చేసింది. ఈ నెల 9, 10 తేదీల్లో పద్మనాభం మండలానికి చెందిన బాధితుల నుంచి 639 బాండ్లను సేకరించినట్టు వెల్లడించింది. ఈ నెల 12న పద్మనాభం, 13, 14 తేదీల్లో భీమిలి మండల బాధితుల నుంచి బాండ్లను సేకరించనున్నట్టు తెలిపింది. ద్వారకానగర్ పోలీసు కళ్యాణ మండపంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొంది. బాధితులు ఒరిజినల్ బాండ్, సంబంధిత పత్రాలు తీసుకురావాలని సూచించింది.

సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే తొలగించాలి

ప్రధాన ఎన్నికల కమిషనర్
తక్షణమే రాజీనామా చేయ

ర్యాలీ చేస్తున్న వామపక్ష, ప్రజాసంఘాల నేతలు

బీచ్‌రోడ్డు: ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను తక్షణమే తొలగించాలని, ఎన్నికల కమిషన్‌ను ప్రజాస్వామ్య స్వతంత్ర వ్యవస్థగా కొనసాగించాలని మేధావులు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం, సీపీఐ, సీపీఎం, ఇండియా బ్లాక్ పార్టీలు, ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ఇంటలెక్చువల్ ఫోరం ఫౌండర్ ప్రెసిడెంట్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఎన్నికలే పునాది అని, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. అయితే ఎన్నికల సంఘం వ్యవహార శైలిపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాల నిర్వహణ, ఓట్ల లెక్కింపు, పోలింగ్ సమాచార భద్రత, ఎన్నికల కమిషనర్ల నియామక విధానంలో వచ్చిన మార్పులపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం పోలింగ్ శాతం, ఫారం–17సీ వివరాలు, ఓట్ల సంఖ్యలో తేడాలపై దేశవ్యాప్తంగా చర్చ జరిగిందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జేవీ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓటర్ల జాబితాలో అవకతవకలపై ప్రశ్నలు లేవనెత్తారని తెలిపారు. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో డూప్లికేట్ ఓట్లు, అనుమానాస్పద చిరునామాలు, ఒకే ఇంట్లో పెద్ద సంఖ్యలో ఓటర్ల నమోదు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారని చెప్పారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు మాట్లాడుతూ బీహార్‌లో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో ఎన్నికల సంఘం విశ్వసనీయతపై మరోసారి చర్చ మొదలైందన్నారు. ఓటర్ల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగించడంపై అనుమానాలు వ్యక్తమయ్యాయని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ పారదర్శకతను నిరూపించుకోవాలని, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME సెంటర్, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా-530002

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఋణగ్రహీత పేరు : శ్రీ చింతాడ అనిల్ కుమార్, తండ్రి: సిహెచ్.సింహాచలం

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్/కలర్	కిలోమీటర్లు	రిజర్వు ధర	ధరావత్తు
AP39US3321	INNOVA CRYSTA TOYOTA KIRLOSKAR MOTORS PVT LTD / DEISEL	2023/ SUPER WHITE	127026	రూ. 10,30,000/-	రూ. 1,30,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 28-10-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం :27-10-2026 సా॥ 04.00 గం॥లకు
బిడ్ పెంపుదల : రూ.10,000/-

నియమ నిబంధనలు : 1) వాహనమును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం 25% (10+15%) తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కెవైసి) అనగా స్వయం ధృవీకతతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను. ఇవి లేనిచో బిడ్లు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది.21-10-2026 నుండి 27-10-2025 వరకు బ్యాంక్ పనివేళలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ యూనిట్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్ దగ్గర, విశాఖపట్నం వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 8019416342, 9630834566. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

తేది : 09-10-2026, ప్రదేశం : విశాఖపట్నం | సం/- అధీకృత అధికారి, SBI, SMEC, విశాఖపట్నం

అన్వయ్ ద్రావిడ్ శతకం.. కర్ణాటకకు ఘన విజయం

అన్వయ్ ద్రావిడ్

విశాఖ స్పోర్ట్స్: వినూ మన్కడ్ ట్రోఫీ ఎలైట్ మ్యాచ్‌లో కర్ణాటక అండర్–19 జట్టు చండీగఢ్ అండర్–19 జట్టుపై 100 పరుగుల తేడాతో విజయం సాధించింది. వైఎస్ఆర్ ఏసీఏ–వీడీసీఏ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కర్ణాటక ఏడు వికెట్లకు 326 పరుగులు చేసింది. కెప్టెన్ అన్వయ్ ద్రావిడ్ (104), రోహిత్ (92), నితీష్ (79) రాణించారు. అనంతరం చండీగఢ్ జట్టు 41.4 ఓవర్లలో 226 పరుగులకు ఆలౌటైంది. మార్కండేయ (66), రూపేష్ (50) అర్ధ సెంచరీలు చేసినా ఫలితం లేకపోయింది. కర్ణాటక బౌలర్లు రతన్, తేజస్ చెరో మూడు వికెట్లు తీశారు.

అన్వయ్ ద్రావిడ్ అదుర్స్: వినూ మన్కడ్ ట్రోఫీ ఎలైట్ మ్యాచ్‌లో రాహుల్ ద్రావిడ్ తనయుడు అన్వయ్ ద్రావిడ్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. శనివారం విశాఖ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కర్ణాటక అండర్–19 జట్టు తరఫున సెంచరీ సాధించడంతో పాటు వికెట్ల వెనుక చురుకైన ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని అందించాడు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ Study MBBS # Low Fee # Srilanka, Belarus, Central America, WHO. MNC. approved Ph : 93473 92111, 93926 06969 [V- 16022]

Real Estate

FLAT FOR SALE

■ Deluxe Flats for Sale. 1100 Sft. East & West Facing, Road No. 4B, Venkateswara Colony, Sheelanager. Ph : 99660 50159, 89776 50677 [V- 15643]

■ 1100 sft, East Facing Car Parking, Cup boards PM Palam Car Shed. Amruta Arcades Contact : 9966779784. [C-1341396]

■ 3080 Sft New Flat SALE. North Facing 3rd Floor, Pandurangapuram Contact : 88855 45553. [HA-09905]

HOUSE FOR SALE

■ 125 Sq.Yards 4 Floors Building East Facing Two Wheeler Parking Ramalayam Road, Reddy Thatichetlapalem. Ph : 88861 13135 [V- 16044]

PLOT FOR SALE

■ అచ్యుతాపురం MK ఎస్టేట్ లే అవుట్ నందు ఉడా అప్రూవల్ రీ సేల్ ప్లాట్స్ కలవు. 165 గజాల రెండు ప్లాట్లు కలవు. గజం : 8,999/- మాత్రమే. ఫోన్ : 99483 23757, 73965 75914 [V- 791099]

■ పినగాడి జంక్షన్ దగ్గరలో పెందుర్తి, విశాఖపట్నం జనచైతన్య లే అవుట్‌లో 200 చ॥గ॥ సౌత్ ఫేసింగ్ (30x60) Plot అమ్మకం. ఫోన్ : 99895 91877, 94934 31577 [V- 807645]

TO-LET

■ 2 B/R 10 Flats Tolet Residential / Coaching Centre / Office / Hostel at Bhimili, Anandavanam Road Point. Cont : 95157 25367, 94930 26234 [V- 13116]

Services

BUSINESS OFFER

■ రిటైర్డ్ పెన్షనర్లకు, Govt. ఉద్యోగస్తులకు, మాత్రమే పర్సనల్ ఫైనాన్స్ 50,000 నుండి 5 లక్షల వరకు సులభ వాయిదా పద్ధతిలో ఇవ్వబడును. JK FIN: 96665 47338. [V- 16037]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 16008]

MODELING & FASHION DESIGNINIG

■ Give your old sarees, we make them now look like Frocks, Lehengas, etc. only Rs. 1000. Yashawathi Boutique. Ph : 95530 51669 [V- 16047]

Wanted

■ ఇంట్లో వంట తప్ప అన్ని పనులు చేయుటకు సీతమ్మధార దగ్గరలో ఉన్న 30 సం॥ లోపు మాత్రమే పనిమనిషి కావలెను. టైమింగ్స్ : ఉ. 10:00 - సా. 6:00. ఫోన్ : 89775 74803 [V- 16048]

■ ప్రముఖ కాలేజీ నందు GNM కోర్సు నందు ఉచిత అడ్మిషన్స్ జరుగుతున్నవి. కాంటాక్ట్ నెంబర్స్ ✆ 8885999144, 8885999166 [G-779372]

■ ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనివేయుటకు మేనేజర్స్ కావలెను. E/F, హౌస్ వైఫ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. ఫోన్ : 95024 22174, 91332 37164 [V- 0313]

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు హాస్టల్ వార్డెన్, రెసిడెన్షియల్ బ్యాచ్ ఇన్‌ఛార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 13,000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 23 నుండి 45సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 9100069089 [G-7013]

■ గుంటూరు దగ్గరలో గల సీనియర్ లాయర్ వద్ద పనిచేయుటకు జూనియర్ లాయర్ కావలెను. కంప్యూటర్ మరియు టైపింగ్ వచ్చి ఉండవలెను. ✆ 8106719134, 9346928964 [G-788913]

■ తిరుపతిలో రిటైర్డ్ అయిన ఉద్యోగికి ఇంట్లోనే ఉండి ఇంటి పని, వంట పని చేయుటకు మహిళ కావలెను. సంప్రదించండి సెల్: 95339 52626. [T-1302642]

WANTED DEALERS/AGENTS

■ District wise Distributors wanted for : Zinc Fertilizer (Top Quality - Direct from Manufacturer) Contact : R. Venu : 97041 50369 K. Gopi : 79936 38369 [B-1321819]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి స్పోర్ట్స్ క్రికెట్ గురించి తాజా సమాచారానికి, రచనలకు

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

మురళీనగర్, మాధవధార NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90101 33346
డాబాగార్డెన్స్, జగదాంబ	70759 89701
MVP కోలనీ, మద్దిలపాలెం	90101 33346
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.525/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం